సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శనివారం, మే 11, 2024




- నేతన్నలకు బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం కాంట్రాక్టులు ఇచ్చి కాపాడుకున్నాం.
- కాంగ్రెస్ సర్కార్ అన్నింటిని బంద్ పెడతుంది
- పాత బకాయిలు ఇవ్వడం లేదు.. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు
- వర్షానికి వడ్లు తడిసిపోతుంటే కొనే దిక్కులేదు
- ఆవేశంతో కాకుండా.. ఆలోచించి ఓటు వేయాలే
- గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలి
- కరీంనగర్ ఎంపీ బోయినపల్లికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి
- సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో మాజీ ముఖ్యమంత్రి

## సిరిసిల్ల జిల్లాను కాపాడే

2 లో

# బాధ్యత నాది



కేసీఆర్

ఎంతకైనా ఉద్యమిద్దాం

మూలావాగు తీరంలో 'కనగర్తి' సమీపంలో

## ఏడో శతాబ్దానికి చెందిన ప్రాచీన శివాలయం

4 లో

- అల్లే రమేష్, జర్నలిస్ట్, సిరిసిల్ల



## ఓటు హక్కు వినియోగించుకోవాలి

2 లో

తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్‌రెడ్డి





## ఓటు హక్కు వినియోగించుకోవాలి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం చే ఓటు హక్కు వినియోగం పై కళ ప్రదర్శన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం రోజు సిరిసిల్ల పట్టణం లోని కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థికి ముదిరాజ్ సంఘం మద్దతు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంటు కో – ఇంచార్జి కొండూరు గాంధీ బాపు ఆధ్వర్యంలో గంభీరావు పేట ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శుక్రవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కొండూరి గాంధీ బాపు మాట్లాడుతూ ముదిరాజులు ఏకదాటిపై వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావును గెలిపించడానికి కంకణం కట్టుకున్న ముదిరాజులకు కృతజ్ఞతలు తెలిపారు, రానున్న రోజుల్లో అన్ని కులాలతోపాటు ముదిరాజులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు అనంతరం కొండూరి గాంధీ బాపు ను ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది




**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఉండాలంటే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వినోద్‌కుమార్ గెలవాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రేపు జిల్లా తీసేస్తా అంటే.. అడ్డం పడి కొట్లాడేటోడు.. యుద్ధం చేసేటోడు కావాలని తెలిపారు. మీరు నాకు బలమిస్తే.. సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది అని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాను కాపాడుకునేందుకు ఎంతకైనా ఉద్యమం చేద్దామని స్పష్టంచేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం నాడు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా కాపాడుకోవాలన్నా.. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత కార్మికుల బతుకులు బాగుండాలన్నా.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఒకనాడు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. బాధపట్టలేక పార్టీ నుంచి 50 లక్షలు తెచ్చి ట్రస్ట్ ఏర్పాటు చేశానని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో అనేక స్కీమ్‌లు పెట్టుకున్నామని తెలిపారు. ‘ సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్క్ కావాలంటే నరేంద్ర మోదీ ఇవ్వలేదు.. అయినా సరే రాష్ట్రం చేతిలో ఉన్నంతలో బతుకమ్మ చీరలు, రంజాన్ గిఫ్ట్‌లు, స్కూల్ యూనిఫాం కాంట్రాక్టులు ఇచ్చి కాపాడుకున్నాం. కనీసం నెలకు 15వేలు, 20వేలు జీతం వచ్చే పరిస్థితి తెచ్చుకున్నాం. కానీ ఈనాడు వచ్చిన ఈ సర్కార్ అన్నింటిని బంద్ పెడతుంది.’ అని తెలిపారు. పాత బకాయిలు ఇవ్వడం లేదని.. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని చెప్పారు.

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా రంజాన్ తోఫా అందలేదని చెబుతున్నారని అన్నారు. పేదలకు బట్టలు దొరుకుతాయని, చేనేత కార్మికులకు పని దొరుకుతుందని ఈ కార్యక్రమాన్ని పెట్టామని తెలిపారు. దాన్ని ఈ సర్కార్ ఎందుకు బంద్ పెట్టిందనేది ఆలోచించాలని సూచించారు. గుడ్డిగా ఓట్లు వేయడం కాదు.. ఎవరో చెబితే ఓట్లు వేయడం కాదు.. మన బతుకేంది.. మన ఆగమేందనేది ఆలోచన చేయాలని సూచించారు.



రైతుబంధు ఇవ్వడానికే వెనుకాడిన ఈ ప్రభుత్వం ధాన్యం కూడా కొంటలేదని కేసీఆర్ అన్నారు. కల్లాల్లో ధాన్యం తడిసిపోతుందన్నారు. వడ్లు తడిసిపోతుంటే కొనే దిక్కులేదని చెప్పారు. అందుకే ఆవేశంతో కాకుండా ఆలోచించి పార్లమెంటులో మనతో కొట్లాడే వ్యక్తి వినోద్‌కుమార్‌కు ఓటేయాలని సూచించారు. వినోద్‌తో పాటు చాలామంది గెలవబోతున్నారని కేసీఆర్ తెలిపారు. ఎంపీ సీట్లలో మనదే మెజారిటీ అని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో నెంబర్‌వన్ మెజారిటీ ఇచ్చి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు. ఆనాడు తెలంగాణను కాంగ్రెస్ అవమానిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేశానని.. అప్పుడు మీరే 2.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఉద్యమ గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఈ కీలక సమయంలో ఈ కరీంనగర్ గడ్డ.. తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని.. గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. బ్రహ్మాండమైన మెజార్టీతో వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా ఉండాలంటే ఇక్కడ వినోద్‌కుమార్ గెలవాలని స్పష్టం చేశారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

### ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలి : ఎస్సై సుధాకర్

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తంగళ్లపల్లి మండలంలో ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లాంఘించినట్లయితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మరియు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని తంగళ్లపల్లి ఎస్సై డి.సుధాకర్ కోరారు. శుక్రవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ఎస్సై డి.సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి జిల్లెల, నేరెళ్ల, రామచంద్రపురం, సారంపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ... మండలంలో మొత్తం 35 పోలింగ్ ప్రదేశాల్లో 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాలలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించడమే కాకుండా ప్రజలకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు రావని, విదేశాలకు వెళ్ళాలంటే పాస్పోర్ట్‌కు ఇబ్బంది ఉంటుందని గనుక అందరూ జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి ఏఎస్సై చంద్రమౌళి, హెడ్ కానిస్టేబుళ్లు సాంబశివరావు, సుధాకర్, మల్లేశం, కిష్టయ్య, కానిస్టేబుల్ నరేందర్, శ్రీకాంత్, రామ్మోహన్, సందీప్, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్‌షోకు బీజేపీ నాయకులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామం నుండి జగదీష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి పార్టీ అధ్యక్షులు బిజెపి నాయకులు బాన్సువాడలోని నిర్వహిస్తున్న రోడ్ షో కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైౖ రాజాసింగ్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రోడ్ షోను నిర్వహించారు. బిజెపి అభ్య ర్థిని బారి మెజార్టీతో గెలిపించాలని నాయకులకు ఓటర్లకు కోరారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ ఎంపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మండల అధ్యక్షులు ఆయా గ్రామాల బిజెపి పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ కో కన్వీనర్లు మండలాల వారీగా బూత్ కేంద్ర ఇంచార్జీలు శక్తి కేంద్ర ఇన్చార్జిలో తదితరులు బయలుదేరి వెళ్లారు.



# ఓటు వేయడం మనందరి బాధ్యత

## గోగులపాటి కృష్ణమోహన్



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఓటు మనం వేయడంతో పాటు పదిమందితో వేయించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్, పిలుపునిచ్చారు. ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గాజులరామారం హెచ్ ఏఎల్ కాలనీ వసుదైక నిలయంలో ప్రముఖ న్యాయవాది ఉప్పల అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం ఓటు ప్రాముఖ్యత అనే కార్యక్రమంలో గోగులపాటి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవుని మనుగడకు ఓటు అనగా ఆక్సిజన్ ఎంత అవసరమో ప్రజాస్వామ్యంలో మన భవిష్యత్తుకు ఓటు కూడా అంతే అవసరమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరోజు ఆ ఒక్క రోజు బద్ధకాన్ని విడనాడి తాము ఓటు వేయడంతో పాటు ఇతరులతో కూడా ఓటు వేయించేలా కృషి చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేసిన వారికే ప్రభుత్వం అందించే ఉచిత పథకాలు అందే విధంగా చట్ట సవరణలు తీసుకువస్తే ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఓటు హక్కు వినియోగించుకునేలా బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నావజ్ఝుల సూర్యప్రకాశరావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, దండిగం సుధాకర్ శర్మ ప్రభృతులు పాల్గొని ఓటు విలువ ఓటర్ల చైతన్యంపై ప్రసంగించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవ సంఘం ముద్రించిన శ్రీ క్రోధి నామ సంవత్సరం పంచాంగాలను అతిధులకు అందించారు.



# పదిరలో బీజేపీ ఇంటింటీ ప్రచారం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో శుక్రవారం రోజుమహిళలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించడం జరిగింది. భారీ మెజారిటీతో బండి సంజయ్ కుమార్ ను గెలిపించి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని గడపగడపకు మహిళలు ప్రచారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రేపాక రామచంద్రం కంచర్ల పరశురాములు చల్ల సత్యం రెడ్డి ఎలేందర్. బోనాల సాయికుమార్ కార్యకర్తల పాల్గొన్నారు.

# అర్వింద్ గల్ఫ్ బోర్డు వ్యతిరేకి

## గల్ఫ్ బాధిత కుటుంబలకు క్షమాపణ చెప్పాలి

### టీపీసీసీ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ షేక్ చాంద్‌పాషా డిమాండ్

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** గల్ఫ్ బాధితులు బోర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు మందం భీమ్ రెడ్డి మరియు నానిగి దేవేందర్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది గల్ఫ్ బాధితులు విదేశాల్లో ఉండి అక్కడే మరణించినప్పటికీ వారి మృతదేహాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సహకరించ లేనప్పటికీ గల్ఫ్ బాధితుల బోర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేసి కీలక పాత్ర వహిస్తున్న మందం భీమ్ రెడ్డి.. నానిగి దేవేందర్ రెడ్డి మరియు చాంద్ పాషా వీళ్ళందరూ కలిసి విదేశాల్లో మరణించిన మన తెలుగు వాళ్లకు వాళ్ళ మృతదేహాలను కూడా రంపించిన ఘనత మాదే స్వంత ఖర్చులతో మేము గల్ఫ్ బాధితుల సమస్యలను తీర్చుతున్నాం దీనికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు అప్పటిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది అయినప్పటికీ మేము ముందుండి మేము గల్ఫ్ బాధితుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని గల్ఫుల్లో చిక్కుకున్న తెలుగు ప్రజల వారికి అండగా ఉంటున్నాం.. ఈ గల్ఫ్లో మృతి చెందిన వారికి ఎవరు లేకుంటే మేము మా సంఘం ద్వారా మృతి చెందిన మృతి దేహాలను దగ్గరుండ తెప్పిస్తున్నాము దాదాపు 600 పైగా మృతి దేహాలను కూడా తెప్పించాము.. ఇప్పుడు గల్ఫ్ బోర్డ్ బాధితులుగా సక్రమంగా ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ గల్ఫ్ బాధితులు చిక్కుకున్న ప్రతి ఒక్కరికి ఆదుకుంటున్నాం కానీ నిజామాబాద్ ఎంపీ అరవింద్ గల్ఫ్ బాధితుల బోర్డ్ పై వ్యతిరేకించారు. గల్ఫ్ బాధితుల సమస్యలను తీర్చడానికి ఈ బోర్డు ని ఏర్పాటు చేసాం.. అయితే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గల్ఫ్బోర్డుని వ్యతిరేకించిన విధంగా తప్పుడు ప్రచారం చేస్తూ గల్ఫ్ బోర్డ్ ను ఏర్పాటు చేయాల్సిన సమయంలో బోర్డును రద్దు చేసే ప్రయత్నాలు చేసి కాకుండా చేశారు మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ఖబర్దార్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చాంద్ పాషా సవాల్ విసిరారు మేము గల్ఫ్ బాధితులపై పోరాడితే నీకేమి నష్టం మీ కేంద్ర ప్రభుత్వం ఉన్నప్పటికీ మరి గన్ బాధితుల సంఘాన్ని మేము ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని మేము చూస్తే మీరు ఎందుకు వ్యతిరేకించారు దానిపై సమాధానం చెప్పాలి ధర్మపురి అరవింద్ కు సవాల్ విసిరిన చాంద్ పాషా.. కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ బోర్డ్ ఏర్పాటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే క్షమాపణ చెప్పాలని మందం భీమ్ రెడ్డి నగినేని నాగేందర్ రెడ్డి మరియు చాంద్ పాషా డిమాండ్ చేశారు. మీడియా సమావేశం నిర్వహిస్తూ ముఖ్యంగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ తో మీడియా సమావేశంలో పాల్గొన్న గల్ఫ్ బాధితుల అధ్యక్షులు మందం భీంరెడ్డి నాగినేని నరేందర్ రెడ్డి మరియు చాంద్ పాషా ఈ మీడియా సమావేశంలో స్థానిక పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్ కూడా ఉన్నారు.



చాంద్ పాషా మాట్లాడుతూ గల్ఫ్ బోర్డు వ్యతిరేకి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అర్వింద్ అని, గల్ఫ్ బాధిత కుటుంబాల గురించి మాట్లాడే అర్హత బిజెపి పార్టీకి, నిజామాబాద్ అభ్యర్థి అర్వింద్ కు లేదని టిపిసిసి రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పర్యటించిన అర్వింద్ గల్ఫ్ బోర్డు, జీవన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ అనేక ఉద్యమాల మాదిరిగానే, గల్ఫ్ ఉద్యమం పుట్టింది కూడా జగిత్యాలలో అని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నానాడు గల్ఫ్ కుటుంబాలపై ఎనలేని ప్రేమను ఓలకబోసిన బీఆరెస్, బిజెపి లు పదేళ్లు అధికారం లో ఉండి గల్ఫ్ బాధిత కుటుంబలకు, గల్ఫ్ కార్మికులకు చేసిన సేవలు, కృషి శూన్యం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్ కుటుంబలకు అండగా నిలిచింది ఆనాటి అధికార కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గల్ఫ్ లో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియ కింద రూ. లక్ష పరిహారం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. శంషాబాద్ ఏయిర్ పోర్ట్ నుండి గల్ఫ్ మృతులను వారి స్వగ్రామాలకు తరలించేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత అంబులెన్సు సేవలు ఏర్పాటు చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. హోమ్ క్యాబ్ సంస్థ ద్వారా ప్రత్యేక అధికారిని నియమించి, నైపుణ్య శిక్షణ అందించి గల్ఫ్ కుటుంబలకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం తరుపున గ్రామ గ్రామాన గల్ఫ్ సభలు నిర్వహించడం తో పాటు, నకిలీ ఎజెంట్లు, ట్రావెల్స్ పై ఉక్కుపాదం మోపిన విషయాన్నీ అర్వింద్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో హైదరాబాద్ లో ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయం ను కరీంనగర్, నిజామాబాద్ కేంద్రాలకు తెచ్చిన ఘనత అప్పటి ఎంపీ మధు యాస్కి కి దక్కిందన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన పోరటం చేసి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిష్టమని పేర్కొన్న బీజేపీ అధికారం లోకి వచ్చిన పదేళ్లలో గల్ఫ్ కార్మికులకు, బాధిత కుటుంబలకు చేసింది ఏమిటో అర్వింద్ చెప్పాలని పాషా డిమాండ్ చేశారు. గల్ఫ్ కార్మికులు, బాధిత కుటుంబాల గురించి గానీ, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి గారిని విమర్శించే అర్హత అర్వింద్ కు ఎక్కడిది అని ప్రశ్నించారు. ప్రభుత్వం భూమిలు అమ్మి గల్ఫ్ కార్మికులను, బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కేసీఆర్ పదేళ్లు అధికారంలోకి ప్రభుత్వ నాయకులు భూములు కబ్జాలు చేసుకున్నారే తప్ప, కార్మికుల సంక్షేమం కోసం సెంటు భూమి కూడా అమ్మిన దాఖలాలు లేవని, ఈ విషయంను కేసీఆర్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. బొంబాయి భీవండి బొగ్గుభాయి అంటూ ఊకదంపుడు ఉపన్యాసలతో ఊదారగొట్టిన ఉద్యమ నేత అధికారంలోకి రాగానే వాగ్దానలు గాలికి వదిలేసింది వాస్తవం కాదా అని చంద్ పాషా ప్రశ్నించారు. ఎన్అర్ ఐ సెల్ ఎందుకు ఏర్పాటు చేయలేదో, రూ.500 కోట్లు ఎందుకు కేటాయించలేదో గల్ఫ్ కుటుంబలకు బీఆరెస్ నాయకులు సమాధానం ఇస్తూ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మృతుల కుటుంబాలను ఎనడైనా అర్వింద్ పరామర్శించ్చాడా? ఒక్క గల్ఫ్ కుటుంబాన్ని అయిన ఆదుకున్న చరిత్ర అర్వింద్ కు ఉందా? ఆత్మవిమర్శ చేసుకొని వాటిపై శ్వేతాపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ముస్లిం సమాజం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒక ముస్లిమ్ అయి ఉండి కూడా అనేక మంది హిందూ సోదరుల గల్ఫ్ మృతదేహాలను మోసిన చరిత్ర నాకుందని, అలాంటి మమ్మల్ని సిమి లాంటి ఉగ్ర సంస్థలతో మా జాతిని పోల్చిన అర్వింద్ పై భేశరతుగా సుమోటో కింద కేసు నమోదు చెయ్యాలని పాషా విజ్ఞప్తి చేశారు. హిందూ ముస్లిమ్ భాయ్ భాయ్ అనేలా, మత సమరస్యానికి ప్రతీకగా ఉన్న జగిత్యాల ప్రాంతంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన అర్వింద్ పై కేసులు నమోదు చేయాలనీ చంద్ పాషా పోలీసులకు, ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.



## గ్రామ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యండి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని చేసిన పనిని చూసి కారు గుర్తు కు ఓటు వేయండి అని ఉపాధి హామీ కూలీలకు కోరారు. గ్రామ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుంటే నా సతీ మణితో పాటు కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేపట్టి బిల్లులు ఇప్పించే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గ్రామ అభివృద్ధిని చేయడం జరిగిందని ఓటర్లకు వివరించి చెప్పాలని అన్నారు. గ్రామాలలో ప్రచారం నిర్వహించి ఓటేయండి అని హక్కు ఇతర పార్టీలకు లేదని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి సభ్యుడు శంకర్ పటేల్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ఉమ్మడి మండలాల కన్వీనర్ ఎజాజ్ ఖాన్ మాజీ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హమీద్ గ్రామ అధ్యక్షుడు ముప్వ శేఖర్ డి.మల్లేష్ కే. మల్లేష్ బీర్ల వీరేశం యూత్ అధ్యక్షులు అర్జున్ పున్నే సాయిలు వెంకట్ రెడ్డి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బసవేశ్వర జయంతి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని బసవేశ్వర విగ్రహం వద్ద బసవేశ్వర జయంతిని ఉమ్మడి మండలాల వీర శైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బసవేశ్వర పుట్టిన రోజు సందర్భంగా మహిళలందరూ కలిసి బసవేశ్వర్ విగ్రహం వద్ద ఉయ్యాల వేసి జన్మదిన శుభాకాంక్షలు మండల ప్రజలందరికీ తెలిపారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మానికప్పలు మాట్లాడుతూ.... ప్రతి యేటా మండల కేంద్రాలలోని, గ్రామాలలో మాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్రెడ్డి జెడ్పిటిసి శంకర్ పటేల్ విశాల సహకార సంఘం అధ్యక్షులు శాంతేశ్వర్ పటేల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మణికప్ప ,మాజీ జడ్పీటీసీ శివరాజ్ దేశాయ్ కోటగిరి ఉమ్మడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎజాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హమీద్,హన్మంత్ రావు పటేల్,శివ చరణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

### మూలావాగు తీరంలో 'కనగర్తి' సమీపంలో

# ఏడో శతాబ్దానికి చెందిన ప్రాచీన శివాలయం

**- అల్లే రమేష్, జర్నలిస్ట్, సిరిసిల్ల**



- రాష్ట్రకూటుల చారిత్రక ఆనవాళ్లు చూపుతున్న గురుకుంట..
- కనగర్తి చుట్టూత మట్టి పొరల కింద చారిత్రక ఆధారాలు.
- తెలంగాణ ప్రభ ప్రత్యేకం





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామ శివారులో ప్రాచీన శివాలయం తాలూకు ఆనవాళ్లు వేలుగు చూశాయి. కనగర్తి గ్రామ శివారులోని గురుకుంట చెరువు సమీపంలో ఏడవ శతాబ్దానికి చెందిన రాష్ట్ర కుటుటుల శిల్ప శైలిని పోయిన వినాయక విగ్రహం ఇప్పటికీ పదిలంగా ఉంది. బాదామి చాళుక్యులు తెలంగాణ రాష్ట్రంలో బోధన్, వేములవాడను రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించినట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతు



న్నాయి. వేములవాడ కూడా మూలవాగు తీర ప్రాంతంలోని ఉంటుంది. గురుకుంట చెరువు కూడా మూలవాగు తీరం సమీపంలోనే ఉన్నది. రాష్ట్ర కూట రాజులు బోధన్ రాజధానిగా చేసుకుని పాలన సాధించిన రోజుల్లో ఇక్కడ శివాలయం నిర్మించి ఉండవచ్చు తెలుస్తుంది.

ఇక్కడ మిగిలి ఉన్న వినాయక విగ్రహాలు పరిశీలించిన ప్రముఖ చరిత్రకారులు కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ రాష్ట్ర కుటుల శిల్ప శైలిలో వినాయక విగ్రహం ఉందని తెలిపారు. సుమారు ఏడవ శతాబ్దంలో ఇక్కడ ఆలయం నిర్మాణమై ఉండొచ్చు. ఆలయాన్ని అచల గురువులు నిరంతరం సందర్శించడం వల్ల ఈ ప్రాంతానికి గురుకుంటగా పేరు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం వినాయక విగ్రహం కనిపిస్తున్న ప్రదేశంలో పూర్వం శివాలయం ఉండేదని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం. ఆలయాన్ని పరిశీలిస్తున్న క్రమంలో గురు కుంట చెరువులో శిలా శాసనం ఒకటి కనిపించింది. పూర్తిగా భూమిలో కూరుకుపోవడం వల్ల శాసనానికి సంబంధించిన సమాచారం తెలుసుకోలేక పోయాం. వినాయక విగ్రహం సమీపంలో కొద్ది దూరంలో శివలింగం పానపట్టం తాలూకు శిథిలాలు కొన్ని దర్శనమిచ్చాయి. ఔత్సాహిక పరిశోధకులు గురుకుంట సందర్శించి పూర్తి చారిత్రక ఆధారాలు వెలుగులోకి తేవాల్సి ఉంది.

**ఇవే కాక మరికొన్ని శిల్పాలు..**

కనగర్తి గ్రామ పరిసరాల్లో మరికొన్ని రాతి విగ్రహాలు కనిపించాయి. ప్రాచిన చరిత్రను పదిలంచేసిన చింతలచెరువు సమీపంలో వీరగల్లు రాత్రి విగ్రహం, మరోచోట నాగదేవత విగ్రహాలు, పరిసర ప్రాంతాలలో మరికొన్ని విగ్రహాలు బయటపడినట్లు గ్రామస్తులు తెలిపారు. కనగర్తి గ్రామంలో క్రీస్తు శకం ఏడవ శతాబ్దానికి చెందిన ప్రాచీన శివాలయం ఆనవాళ్లు వేలుగు చూడడం జరిగింది. గురుకుంట సమీపంలో పరిశోధన జరిపితే మరిన్ని చారిత్రక ఆధారాలు వేలుగులోకి వచ్చే అవకాశం ఉన్నది. కథనం కోసం సహకారం అందించిన కనగర్తి ఆత్మీయ మిత్రులు పవన్ రెడ్డి, జర్నలిస్టు మిత్రులు దుర్గం విజయబాబు ప్రత్యేక కృతజ్ఞతలు.

### బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో

## అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన మల్లంపేట్, భౌరంపేట్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మే 13 పోలింగ్ రోజు పోలింగ్ బూత్ లలో తీసుకోవలసిన చర్యలను బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లకు వివరించారు. అనంతరం గాగిల్లాపూర్, దుండిగల్ గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బహదూర్ పల్లి, డి పోచంపల్లి వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.



## మహిళ సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

**అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాంబ**

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి లోని కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ లో మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన నారీ న్యాయ్ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్కాంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, ఏఐసీసీ పార్లమెంట్ అడ్వైజర్ ఎంపీ జ్యోతి మనీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేత టిపిసిసి ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందు ఉంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీలో ప్రతి మహిళకు గౌరవం కల్పిస్తామని మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హ నుమ ంత్‌రెడ్డి, కో ఆర్డినేటర్ శోభా రాణి, టిపిసిసి ప్రధా న కార్యదర్శి నర్సా రెడ్డి భూపతి రెడ్డి, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

